# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 362 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 20-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి

- శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకం
- ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు

హైదరాబాద్,
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

-మిగతా 2 లో

# తెలంగాణకు ₹231.75 కోట్లు



### వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల



- మొత్తం 1554.99 కోట్లు విడుదల
- అత్యధికంగా ఏపీకి 608.08 కోట్లిచ్చిన కేంద్రం
- ఏపీ, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై

-మిగతా 2 లో



## ఏప్రిల్ 27 బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- ప్రజా ఉత్సవంగా బీఆర్ఎస్ రజతోత్సవం
- ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కేటీఆర్

హైదరాబాద్,
భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను

-మిగతా 2 లో



## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

- భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని

-మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం పై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బీజేపీ
- ఆమోదించిన బీజేపీ శాసనసభ పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బీజేపీ భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు

న్యూఢిల్లీ,
ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేమ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని

-మిగతా 2 లో


## వందశాతం మళ్లీ మనదే అధికారం

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి

-మిగతా 2 లో





## హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

- 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం

హైదాబాద్,
ప్రపంచ మంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే

-మిగతా 2 లో

## పగటి కలలుకంటున్న గులాబీ నేతలు

- మళ్లీ అధికారంలోకి రావడం కళ
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు

-మిగతా 2 లో

## రైతులకు కేంద్రం శుభవార్త

- 24న పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.




-మిగతా 2 లో

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి తరువాయి)

27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.

భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# ఢిల్లీ సీఎం పై వీడిన ఉత్కంఠ

(మొదటి తరువాయి)

మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# ఏప్రిల్ 27 బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

(మొదటి తరువాయి)

తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

# రైతులకు కేంద్రం శుభవార్త




(మొదటి తరువాయి)

ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

# ఆ నీళ్లను తాగొచ్చు: సీఎం యోగి



**హైదరాబాద్**

ప్రయాగ్ రాజ్ త్రివేణీ సంగమంలో బ్యాక్టీరియా ఉందన్న వార్తలను సీఎం యోగి ఆదిత్యనాథ్ కొట్టిపారేశారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే ఆ చోటు పవిత్రమైందని.. ఆ నీళ్లను తాగొచ్చని చెప్పారు. సనాతన ధర్మం, గంగామాతపై ఫేక్ వీడియోలు వైరల్ చేస్తున్నారని ఫైరయ్యారు. కాగా జనవరి 12, 13 తేదీల్లో మహాకుంభమేళా నీటిని పరిశీలించిన CPCB .. అందులో బ్యాక్టీరియా ఉందని, స్నానానికి పనికిరావని NGT కి నివేదిక ఇచ్చింది.

# తెలంగాణ కు 231.75 కోట్లు

(మొదటి తరువాయి)

అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ఃూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

# ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి తరువాయి)

భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

# సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

# హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

(మొదటి తరువాయి)

నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాయి. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.

# పగటి కలలుకంటున్న గులాబీ నేతలు

(మొదటి తరువాయి)



వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

## తెలుగు పంచాంగం 20/2/2025,గురువారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:43
సూర్యాస్తమయం: సాయంత్రం 6:15
తిథి:
కృష్ణ పక్ష సప్తమి
ప్రారంభం: ఫిబ్రవరి 19 ఉదయం 7:32
ముగింపు: ఫిబ్రవరి 20 ఉదయం 9:58
కృష్ణ పక్ష అష్టమి
ప్రారంభం: ఫిబ్రవరి 20 ఉదయం 9:58
ముగింపు: ఫిబ్రవరి 21 ఉదయం 11:58
నక్షత్రం:
విశాఖ
ప్రారంభం: ఫిబ్రవరి 19 ఉదయం 10:39
ముగింపు: ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 1:30
అనూరాధ
ప్రారంభం: ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 1:30
ముగింపు: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 3:53
ముగింపు: ఫిబ్రవరి 20 ఉదయం 9:58
శుభ సమయాలు:
అమృతకాలం: రాత్రి 3:39 నుండి ఉదయం 5:27 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:06 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 1:56 నుండి 3:22 వరకు
యమగండం: ఉదయం 6:43 నుండి 8:10 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 10:34 నుండి 11:20 వరకు, మధ్యాహ్నం 3:11 నుండి 3:57 వరకు
వర్జ్యం: సాయంత్రం 5:54 నుండి 7:40 వరకు
పండితుల సూచన:
గురువారం రోజున గురు గ్రహానికి సంబంధించిన పూజలు చేయడం శ్రేయస్కరం. దత్తాత్రేయ స్వామిని పూజించడం, గురు మంత్ర జపం చేయడం మంచిది.

# శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం





**-హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్**

**మహేశ్వరం, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 పరిధిలోని అల్మాస్ గూడలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి ఆధ్వర్యంలో, మిత్ర బ్లడ్ బ్యాంక్ సారధ్యం లో నిర్వహించబడింది. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, హిందూ బంధువులందరికీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ మహారాజ్ జయంతి నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన శివారెడ్డిని మరియు మిత్ర బ్లడ్ బ్యాంక్‌ను అభినందించారు. "ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్త దాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు" అని శ్రీరాములు అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్-2 అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, విజయ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమేష్ యాదవ్, మనోజ్, మహేష్ గౌడ్, రోహన్, మహేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు..!

-విద్యార్థుల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..!
-ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని ధీమా..!
-అదే రీతిలో విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే..!





**షాద్ నగర్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఆయన కనుచూపు ఎప్పుడు పేద విద్యార్థుల పేద ప్రజల విద్యా వైద్యం పైనే ఎందుకంటే నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేగా అయ్యాడు ఆయనే షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎప్పుడు పేద విద్యార్థుల భవిష్యత్తుపై పేద ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే ఎమ్మెల్యే ఆయననే అని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 740 మంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ ఆకలి తీర్చే అన్నదాతల మారాడు అదేవిధంగా బుధవారం నాడు షాద్ నగర్ పరిధిలోని కొందుర్గ్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ వసతి గృహాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేసి విద్యార్థులతో కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలతోపాటు సంక్షేమ వసతి గృహాలలో చదువులు కొనసాగించే పేద విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని అది వారి భవిష్యత్తు పెట్టుబడి అని అదే రీతిలో విద్యార్థులు బాగా చదువుకోని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు భవిష్యత్తు శిఖరాలను అవరోధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,పురుషోత్తం,విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు..

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లులో సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హిందూ సమాజానికి శివాజీ మహారాజ్ చేసిన సేవలను కొనియాడుతూ, చత్రపతి శివాజీ విగ్రహం నుండి బస్టాండ్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యవంశ ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమ్లేకార్ సుభాష్ అధ్యక్షుడిగా, మల్కేడి యాదిలాల్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కేడి శ్రీనివాస్, యాదిలాల్, నిరంజన్, శ్రీను, రమేష్, అమర్, సెన్, శంకర్, బబ్లు, సుమన్ కుమార్, శ్రీను, శ్రీధర్, పాపిశెట్టి రాము, శ్రీకాంత్ సింగ్, పాతకోట శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి కృత్ఙతలు తెలిపిన బీజేవైఎం నేతలు

-సీసీ రోడ్లతో గ్రామానికి మహర్దశ
-సీసీ రోడ్లను పరిశీలించిన బీజేవైఎం నేతలు



**యాచారం,ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):-**
యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా సిసి రోడ్లు నిర్మాణం చేపట్టారు.బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి సీసీ రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, మాజీ ఎంపీపీ కొప్పు సుకన్యా భాష కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడారి జంగయ్య యాదవ్,బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.ల

# జీడిమెట్ల డిపో వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల డిపో వద్ద శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తేలు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. చత్రపతి శివాజీ మహారాజ్ జెండా ఆవిష్కరణను మంద మహేష్ చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగిడి మల్లేష్, మారి గణేష్, రాజ కొండ రాజుకత్తి భీమరాజు, బీజేపీ సుభాష్ నగర్ డివిజన్, బైండ్ల రాము, వెంకటరమణ, నరేందర్ గౌడ్, సౌరబ్ సింగ్, గంధం కుమారస్వామి, పోట్లదుర్తి హరివర్ధన్, ప్రతికంఠం బాలరాజు, రాఘవేంద్ర, వంశీ, మల్లారి, వివేక్, బన్నీ, తరుణ్, హరీష్, భాస్వ, పవన్, మహేష్, రాజేష్, కోటి, రాకేష్, శ్రీనివాస్, బెస్త రమేష్, వేణు గోపాల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుగ్గారెడ్డి గార్డెన్స్ లో రక్తదాన శిబిరం
-ముఖ్య అతిథులుగా శ్రీ కొత్తకోట శివానంద స్వామి



**షాద్నగర్,ఫిబ్రవరి 19 ( నీలగిరి ఎక్స్ ఎక్స్ )**
:శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం షాద్ నగర్ బుగ్గారెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కొత్తకోట శివానంద స్వామి హాజరై ప్రారంభించారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన గుర్తింపుగా చిన్నారుల దృష్టిలో ఉంచుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసమే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.జే.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహాకార్యదర్శి మటం రాచయ్య ,బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ,చెట్ల వెంకటేష్, బీజేపీ వంశీ, మంగ విజయ్, రోళ్ల గిరి, వినయ్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు కురవగడ్డ భాను,హృషీకేశ్, శ్రీ కృష్ణ, సందీప్, జస్వంత్, గౌతమ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# పర్యావరణ పరిరక్షణ - భవిష్యత్ కోసం నేడు మేల్కొనాల్సిన సమయం!

పర్యావరణం అంటే మన చుట్టూ ఉన్న జీవ, నిర్జీవ అంశాల సమాహారం మాత్రమే కాదు, అది మన జీవితానికి మూలాధారం. మన భూమి దాదాపు 4500 కోట్ల సంవత్సరాల పురాతనమైనదైనా, మానవజాతి ఉనికి కేవలం రెండు నుండి మూడు లక్షల సంవత్సరాల చరిత్ర మాత్రమే కలిగి ఉంది. ఈ స్వల్ప కాలంలోనే మానవుడు ప్రకృతిపై ఆధిపత్యం చెలాయిస్తూ, స్వార్థపూరిత అభివృద్ధి పేరుతో సహజ వనరులను విచక్షణారహితంగా వినియోగించుకోవడం ప్రారంభించాడు.

సహజ వనరుల అసంఖ్యాక వినియోగంతోపాటు పరిశ్రమలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, శిలాజ ఇంధనాల వినియోగం కారణంగా గాలి, నీరు, నేల తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల భూమి ఉష్ణోగ్రతను విపరీతంగా పెంచుతోంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, 2100 నాటికి ప్రపంచ ఉష్ణోగ్రత 2ళీ%జ% నుంచి 6ళీ%జ% వరకు పెరిగే అవకాశం ఉంది, ఇది మానవాళి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చవచ్చు.

**ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే మనిషికి ఉనికే సంక్షోభం**

వ్యవసాయంలో విపరీతంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వలన నేల సారాన్ని కోల్పోతుంది. మిత్ర కీటకాలు, సూక్ష్మజీవులు నశించడం వ్యవసాయ వ్యవస్థ అసంతులితమవుతోంది. జనాభా పెరుగుదలతో సహజ వనరుల వినియోగం ఆశ్చర్యకరంగా పెరుగుతోంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, ప్రస్తుత జనాభా పెరుగుదల రేటు ఇలాగే కొనసాగితే, 2050 నాటికి మానవాళి అవసరాలను తీర్చడానికి మూడు భూములు అవసరం అవుతాయి.

అడవుల నరికివేత వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ప్రతి సంవత్సరం 36 మిలియన్ ఎకరాల అటవీ భూమి నశిస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి గంటకు 800 మంది మరణిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా అతివృష్టి, అనావృష్టి, వరదలు, హిమపాత నష్టం, ఉష్ణోగ్రతల్లో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వరల్డ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ నివేదిక ప్రకారం, 2003 నాటికి వరదల తీవ్రత మూడు రెట్లు పెరిగింది.

**ప్రకృతిని రక్షించిన వారికే అది రక్షణ కల్పిస్తుంది**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. భారతదేశంలో



సుందర్‌లాల్ బహుగుణ ఆధ్వర్యంలో చిప్కో ఉద్యమం చెట్లను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. మేధా పాట్కర్ నర్మదా నది పరిరక్షణ కోసం నర్మదా బచావో ఆందోళనను నడిపారు. అలాగే, కర్ణాటకలో అప్పిక ఉద్యమం ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంచింది.

పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయడానికి ఐక్యరాజ్యసమితి 1974 నుండి "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" నిర్వహిస్తోంది. అయితే, ఒక రోజు కార్యక్రమాలతో పరిష్కారం కాదు, పర్యావరణ పరిరక్షణను జీవన విధానంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

**ప్రకృతి కోసం మనం చేయాల్సిన చిన్న కానీ ప్రభావశీలమైన చర్యలు**

1. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి – మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ బ్యాగుల బదులు కాగితం సంచులు ఉపయోగించాలి.
2. సామూహిక రవాణాను ప్రోత్సహించాలి – వ్యక్తిగత వాహనాల బదులు బస్సులు, రైళ్లు వంటివి వినియోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు.
3. చెట్లు నాటాలి – ప్రతి సంవత్సరం కనీసం ఒక చెట్టు నాటి, దాన్ని పరిరక్షించాలి.
4. నీటి వనరులను సంరక్షించాలి – నీటిని ఆదా చేయడం, వృథా కాకుండా చూడటం మన బాధ్యత.
5. విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలి –అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయడం అలవాటు చేసుకోవాలి.
6. పరిశుభ్రత పాటించాలి – ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలి.
7. పర్యావరణహిత ఉత్పత్తులను ప్రోత్సహించాలి – ప్లాస్టిక్ విగ్రహాల బదులు మట్టి విగ్రహాలను ఉపయోగించాలి.

**సుస్థిర అభివృద్ధి – భవిష్యత్తును కాపాడే మార్గం**

సుస్థిర అభివృద్ధి అంటే భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత తరం సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం. బ్రంట్‌ల్యాండ్ కమిషన్ ప్రకారం, అభివృద్ధి కేవలం ఆర్థిక లాభాలను మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఉండాలి. సుస్థిర అభివృద్ధి ద్వారా వర్షపాతం పెరిగి, ప్రకృతి వైపరీత్యాలు తగ్గే అవకాశం ఉంది. కానీ, ఇప్పటికీ మనిషి "నాది, నాకే" అనే స్వార్థ ఆలోచనలతో ప్రకృతిని తీవ్రంగా నాశనం చేస్తున్నాడు. మనిషి అభివృద్ధి పేరుతో ప్రకృతి నాశనం చేస్తే, భవిష్యత్ తరాలకు జీవనసమస్యలు తప్పవు.

చట్టాలు మాత్రమే కాకుండా, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, అవి పూర్తిస్థాయిలో ఫలితాలివ్వడం లేదు. ఏ చట్టమైనా ప్రజల సహకారంలేకుండా విజయవంతం కాలేదు. అందువల్ల, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తి తన స్థాయిలో మార్పు తీసుకురావాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున సోషల్ మీడియాలో స్టేటస్‌లు పెట్టడం సరిపోదు. దీని కోసం ప్రతిరోజూ మార్పు తీసుకురావాలి.

ఈ భూమిపై ఎన్నో రాజులు, సామ్రాజ్యాలు వచ్చినా, చివరికి అన్నీ మట్టిలో కలిసిపోయాయి. మనం కూడా భవిష్యత్ తరాలకు ప్రకృతి సమతుల్యాన్ని కాపాడే బాధ్యతతో వ్యవహరించాలి.

పర్యావరణ పరిరక్షణ ఒక రోజు పనికాదు – ఇది జీవిత విధానం కావాలి!"

**పర్యావరణ నైతికతను పాటిద్దాం– భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందిద్దాం!**



వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్

---

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మహేశ్వరం,ఫిబ్రవరి 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అల్మాస్ గూడ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అల్మాస్గూడ లోని శివాజీ చౌక్ వద్ద ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నా రోజు కుమారస్వామి చారి తోపాటు బడంగ్పేట్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు . శివాజీ



మహారాజ్ హిందూ ధర్మాన్ని పాటిస్తూ, సనాతన ధర్మాన్ని కాపాడుతూ ముష్కరులను తరిమికొట్టి వాళ్ళ గుండెల్లో సింహ స్వప్నంలా మెదలాడి తన రాజ్యములో స్త్రీ లను తోబుట్టిన సోదరి లాగ అమ్మకిచ్చిన మాటను నిలబెట్టు టకు హిందూ ధర్మం కోసం నిరంతరం పాటు పడుతూ హిందూ ధర్మ స్థాపనకోసం తన ప్రాణాన్ని సహితం లెక్క చేయకుండా ప్రజలకు పోరాట స్ఫూర్తి నింపి అటువంటి మహనీయుడని మత మార్పిడులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండ హిందూ ధర్మన్ని భారత జాతి కి నేర్పిన గొప్ప వ్యక్తి అని తన ఆశయాలను పాటిస్తూమనందరమూ కూడా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సంగం ప్రధాన కార్యదర్శ బండి కట్ల వెంకట చారి , భరత్ చారి, సురేంద్ర చారి, వెంకట చారి, శ్రీనివాస చారి, వెంకటేశ్ చారి, ఇతర నాయకులు, విద్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్‌లో డంపింగ్ యార్డ్‌గా మారుతున్న ఖాళీ స్థలం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్, సి.ఎం.ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదుట ఉన్న ఖాళీ స్థలాన్ని డంపింగ్ యార్డ్‌గా మారుస్తున్నారు. జీహెచ్ఎంసి అధికారులు షాపూర్ నగర్ రోడ్లమీద ఉన్న చెత్తను జివెచ్ఎంసీ వెహికల్ ద్వారా సి.ఎం.ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డంపు చేస్తున్నారని స్థానికులు తెలిపారు.

స్కూల్ ముందు ఇలా చెత్త వేయడం వల్ల చిన్నారుల ఆరోగ్యం హానికరంగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసి



అధికారులు పాఠశాల విద్యార్థులను మరియు చిన్నారుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, దీని పై తక్షణమే చర్య తీసుకొని శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

---

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# బీఆర్ఎస్ లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

కండువాగప్పి పార్టీలో స్వాగతం పలికిన దశరథ్ నాయక్



**కడ్తాల్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ మండల పరిధిలోని గోవిందాయి పల్లి తండా గ్రామపంచాయతీ నుండి పలువురు యువ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో కేతావత్ గణేష్, పాత్లావత్ జైపాల్, కెతావత్ గోపాల్, సభావత్ మునిందర్, సభావాత్ దశరథ్, సభావత్ నరి, సభావర్ మల్లేష్ లను స్థానిక నాయకులతో కలిసి పార్టీలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు సంతోష్ కుమార్, గోపాల్, అంజి, శివరాం, దాస్య, గోపాల్, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ భారతీయులందరికి ఆదర్శప్రాయుడు

– పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, చేసే పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వంతో ప్రజల ఆకాంక్షమేరకు పాలన సాగించిన ఛత్రపతి శివాజీ భారతీయులందరికి ఆదర్శప్రాయుడు అని పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మైసిగండి గ్రామంలో బుధవారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ వీరత్వానికి ప్రతీక అని, ఆయన పౌరుషం, అన్యాయాన్ని ఎదురించే సాహసం మనకు ఆదర్శమని అన్నారు. జీవితంలో సమస్యలు, కష్టాలు వచ్చినప్పుడు అవి చూసి అధైర్యపడకుండా, ధైర్యంగా పోరాడి ఎదుర్కొనే ధైర్యాన్ని ఛత్రపతి నుంచి పొందాలని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం, ధర్మ స్థాపన కోసం ఎన్నో పోరాటాలు చేశారని, అలాంటి వీరుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు మల్లేశ్ గౌడ్, హీరాసింగ్, సత్యం యాదవ్, లక్ష్మయ్య, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

# హైందవ వీరుడు"గొప్ప పరిపాలనా దక్షకుడు ఛత్రపతి శివాజీ

-నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
-సనాతన ధర్మ రక్షణ కోసం 17 ఏళ్ళ కే కత్తి పట్టిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్
-బండారి రమేష్"వి ఎచ్ పి రాష్ట్ర నాయకులు
-హిందూవాహిని ,భజరంగ్ దళ్ , ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**షాద్ నగర్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి నీ పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో వి ఎచ్ పి,భజరంగ్ దళ్ ,ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు,ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బండారి రమేష్,నెల్లి శ్రీవర్ధన్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్,శంకర్,చెట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మొఘుల్లపై మొదట 17 ఏళ్ళ వయస్సులోనే తిరుగుబాటు చేసిన గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ తల్లి జిజియా బాయి శివాజీ కి చిన్నతనం నుండే మహా భారతం ,రామాయణం,గురించి చెప్పి నరనరాల్లో దేశభక్తి జాతీయవాదం అలవరిచింది ఆనాటి రాజుల కాలంలో సనాతన ధర్మం కోసం ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన ఛత్రపతి శివాజీ సనాతన సామ్రాజ్యాన్ని స్థాపించాడు గొప్ప పరిపాలన దక్షకుడిగా పాలన కొనసాగిస్తూ ఈ రోజు భారతదేశ హిందూ దేశంగా వుందంటే ఛత్రపతి శివాజీ లాంటి గొప్ప గొప్ప వీరుల త్యాగ ఫలితమే అని గుర్తు చేస్తూ ఈ రోజు యువత దేశభక్తి కలిగి,శివాజీ మహారాజ్ లాంటి గొప్ప వీరులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని అందులో హిందూ స్ఫూర్తి నిచ్చే చావా సినిమా ను అందరూ చూడాలని పిలుపునిచ్చారు బండారి రమేష్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ లాంటి వీరుల లేకుంటే ఈ రోజు హిందూ అనే జాతే వుండేది కాదు,హిందువులంతా ఐక్యంగా ఉండి వారి శక్తి నీ ప్రదర్శిస్తే నే మన మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు హిందూ అనుబంధ సంఘాలు అన్ని కలిసి షాద్ నగర్ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని తమ దేశ భక్తిని చాటుకున్నారు కార్యక్రమంలో గోడాల రమేష్,మహేష్, మైరమోని మహేష్,విజయ్,అమ్ములు ,వంశి,ఋషి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. చత్రపతి శివాజీ 395 వ జయంతి

-శివాజీ యువతరానికి ఆదర్శప్రాయం..

**యాచారం,ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ యువతరానికి ఆదర్శప్రాయమని మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ అన్నారు.
నల్లవెల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ZPHS పాఠశాలలో 10 th క్లాస్ విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని స్టడీ మెటీరియల్స్, మరియు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొరిగె హరికిషన్ , మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటుపడుతూ, దేశ హితం కోసం



ముందుకెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు మార్చిలో జరగబోయే ఎగ్జామ్స్ లో విద్యార్థిని విద్యార్థులు మన గ్రామానికి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని భవిష్యత్తులో మన గ్రామం నుండి అన్ని వర్గాల వారు IAS,IPS లాంటి వున్నతమై ఉద్యోగాల్లో స్థిరపడి అలాగె రాజకీయాల్లో కూడా యువత ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి గ్రామానికీ మంచి పేరు వచ్చేలా కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ దేవ్ సింగ్, గుండమళ్ళ వంశి, పార్టీ సీనియర్లు రత్నాల జంగయ్య , సభావాత్ కిసాన్, ఏమ్మె శ్రీశైలం ఆంబోతు రాజు స్టార్ యూత్ అధ్యక్షులు జిల్లా చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోయపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**లోయపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లోయపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు శివాజీ మహారాజ్ త్యాగాలను, దేశభక్తిని స్మరించుకున్నవిధంగా సాగాయి. శివాజీ జయంతి సందర్భంగా, ఆయన పౌరుషం, దేశానికి చేసిన సేవలను గొప్పగా చెప్పుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, పూజలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ జీవితాన్ని అందరికీ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆర్కపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**ఆర్కపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆర్కపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆర్కపల్లి గ్రామ పంచాయతీ ముందు ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ హిందూ సంఘాల యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జయంతి ఉత్సవాలను రామదాసు, గిరి, రామకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా, మాజీ సర్పంచ్ దండు వెంకటయ్య, మాజీ వార్డు సభ్యుడు తోలు ప్రసాద్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, హిందూ సంఘాల నాయకులు దుర్గా రామ్, లక్ష్మణచారీ, ఏర్పుల సైదులు, పర్వతాలు, రాములు, యాదయ్య, రవి, వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు. దండు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ హిందువులకు ఆదర్శప్రాయుడు అని, యువత ఆయన మార్గదర్శకంలో నడవాలని సూచించారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్బంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై జలంధర్రెడ్డి




**వనపర్తి, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
అఖండ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కడుకుంట్ల గ్రామ నవ భారత్ యువశక్తి అధ్యక్షుడు సురేష్ చత్రపతి శివాజీకి ఘనంగా పూలమాలలు వేశారు. అనంతరం యువశక్తి ఆధ్వర్యంలో కడుకుంట్ల గ్రామంలో మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్సై జలంధర్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ శివాజీ యొక్క గొప్పతనాన్ని యువకులకు తెలిపారు, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అలాగే బ్లడ్ డొనేషన్ పై అవగాహన కల్పించి యువతకు సందేశం ఇచ్చారు, నవ భారత్ యువశక్తి అధ్యక్షులు, మధు,సురేష్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువకులు పెద్ద మొత్తంలో హాజరవ్వడం చాలా సంతోషమని క్యాంప్ లో 50 యూనిట్స్ బ్లడ్ సేకరించామని తెలిపి, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు కడుకుంట్ల యువకుల్ని ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం ప్రాణదానం అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎస్సై జలంధర్ రెడ్డి, ప్రెసిడెంట్ సురేష్ యాదవ్, గ్రామ నవ భారత్ యువశక్తి యువకులు,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ - ఇద్దరు మృతి



తాడూరు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుంతకోడూరు గేట్ సమీపంలో న్యూ తిరుపతి హైవే రోడ్ పై కారు-బైక్ ఢీ కావడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతులు, తెల్కపల్లి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన అతినారపు శ్రీనివాసులు మరియు అతినారపు శేఖర్ అని పోలీసులు గుర్తించారు. వారి బంధువుల ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐక్యత ఫౌండేషన్ మహిళా జాబ్ మేళా

## – 40 మంది మహిళలకు ఉద్యోగం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళాలో 50 మంది మహిళలు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో 40 మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన మహిళలు శుక్రవారం నుంచి విధులకు హాజరవుతారని వెల్లడించారు. ఉద్యోగాలకు ఎంపికైన మహిళలు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్వాయిపల్లిలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**కడ్తాల్, ఫిబ్రవరి 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ యూత్ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీ విద్యార్థులకు ప్యాడ్లు , పెన్నులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేటి తరానికి శివాజీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగం వెంకటేష్ గౌడ్, శివాజీ యూత్ సభ్యులు బద్రిపల్లి శివ నారాయణ , మణికంఠ , భాను , ఆకాష్ , శివ, సిద్దు , మహేష్ , మధు,పర్ష తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ నగర్ చౌరస్తాలో ఘనంగా శివాజీ జయంతి...



**అంబర్ పేట్,ఫిబ్రవరి19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంబర్ పేట్ డివిజన్ లో పటేల్ నగర్ చౌరస్తాలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అంబర్పేట్ డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పెంటర్ ఏ.యశ్వంత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలదండ వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు ఏ.బిక్షపతి, మైలారం రాజు, వర్కాల శ్రీకాంత్, దయాకర్ యాదవ్, నవీన్ రెడ్డి, పెంటం రాజు, రామచంద్ర గుప్తా, బిజెపి నగర నాయకులు భాస్కర్ గౌడ్, యాదగిరి, అంబర్పేట అసెంబ్లీ బిజెపి ఓబీసీ మోర్చా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, మల్లికార్జున్ నగర యువ మోర్చా నాయకులు మనోజ్ యాదవ్, అంబర్పేట్ డివిజన్ యువ మోర్చా నాయకులు ఎస్ ఎస్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సరోజన, రాజు నేత, అయోధ్య రాములు, బాలేష్, శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు, బస్తి పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ





**చైతన్యపురి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చైతన్యపురిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల భాగంగా నిర్వహించబడింది. బైక్ ర్యాలీ ప్రారంభం నుండి చైతన్యపురి ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీలో పాల్గొన్న యువకులు, శివాజీ మహారాజ్ త్యాగాలను, వీరత్వాన్ని స్మరించుకున్నారు. ర్యాలీ సందర్భంగా, శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

# వీధికుక్కల సం రక్ష పై అవగాహన కార్యక్రమం

## – టీ– సాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి






**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వీధికుక్కల సం రక్ష మరియు వాటి బారి నుంచి ఎలా రక్షించుకోవాలి, కుక్క కాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే అంశంపై టీ- సాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డిని సంప్రదించగా, వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నేడు సాయంత్రం 4 నుండి 5 వరకు మరియు శుక్రవారం ఉదయం 7 నుండి 8 వరకు టీ- సాట్ ఛానల్ ద్వారా ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వీధికుక్కల నుండి రక్షించుకోవడం, కుక్క కాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించనున్నారు. టీ- సాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి తీసుకున్న ఈ చొరవకు రాష్ట్ర ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# వ్యాపారస్తులు నష్టనివారణ కోసం భీమా ఖచ్చితంగా కలిగివుండాలి

**–అగ్నిప్రమాద బాధితున్ని ఫోన్ ద్వారా పరామర్శించిన మాజీ మంత్రి**
**–ప్రమాద స్థలిని సందర్శించిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**



**వనపర్తి, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
23వార్డుకు చెందిన కార్పెంటర్ జీవన్ గోధాం(బాలాజీ నగర్)నందు అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డిఫోన్ ద్వారా పరమార్శించి మనోధైర్యం కలిపించారు. నష్టం లక్షలలో జరగడం దురదృష్టకరం అని ధైర్యంగా ఉండాలి అండగా ఉంటామని అన్నారు.అనంతరం ప్రమాధస్థలిని మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సందర్శించి పరిశీలించారు లక్షలల్లో నష్టం జరిగి బాధితుడు జీవన్ కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి పంచనామా చేయించారు పరామర్శించిన వారిలో నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్, జోహేబ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**వనపర్తి, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన గోపాల్ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.గోపాలరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ప్రతి వ్యక్తి జీవితంలో నూతన గృహ నిర్మాణం అనేది ఒక కలగా ఉంటుందని ఆకలను సార్ధకం చేసుకునేందుకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటే తప్ప నూతన గృహ నిర్మాణం చేపట్టలేమని నూతన గృహం నిర్మాణం చేసుకున్న గోపాలరావును ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు రఘుపతిరావు, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయాంబర్స్‌మెంట్ లేనందున విద్యార్థులకు ఇబ్బందులు

**–కళాశాల యాజమాన్యాల ఒత్తిళ్లపై నిరసన**
**–విద్యార్థుల పట్ల కళాశాలల నిరంకుశ వైఖరి**
**–కళాశాల యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల ఫీజులు చెల్లించాలి**
**–ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**
**–టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్**



**పెద్ద షాపూర్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్ద షాపూర్, రంగారెడ్డి జిల్లా ప్రతాప్ నరేందర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫీజు రీయాంబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. కళాశాల యాజమాన్యం ఫీజు కడితేనే ఎగ్జామ్ ఫీజు చెల్లిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఫీజు రీయాంబర్స్‌మెంట్ రాలేదని, విద్యార్థులను పరీక్ష రాయనివ్వకుండా కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తోంది.పేద విద్యార్థులపై భయభ్రాంతులు కలిగించి తక్షణమే ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయాన్ని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ దృష్టికి తీసుకురాగా, ఆయన కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కొంతమంది విద్యార్థుల ఫీజులు చెల్లించేలా ఒప్పించగలిగారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్ కాలేజీలు ఇదే విధంగా విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కొన్ని కళాశాలల్లో విద్యార్థి సంఘాలు విద్యార్థుల తరపున మాట్లాడితే, కళాశాల సిబ్బంది "మీరు వెళ్లిపోండి" అంటూ అవమానించేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి.అణగదొక్కుతున్నాయని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ కాలేజీలపై విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న చర్యలకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ. సంపత్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు నిరసనలు చేపడతామని, అవసరమైతే పెద్ద స్థాయిలో ఉద్యమిస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

# ఛత్రపతి కి జూటూరు కీర్తి రెడ్డి నివాళి





**జూబ్లీ హిల్స్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ వద్దగల శివాజీ మహారాజ్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకురాలు జూటూరు కీర్తి రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరుణ్ కుమార్, భజరంగ్ దళ్ నాయకులు కోళ్ల ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, బ్రహ్మం, పూస రాకేష్, సిద్ధ రఘునందన్, సాయి కిరణ్, మురళీకృష్ణ, రాజు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.





-బతుకమ్మ కుంటలో గంగమ్మ పూజ చేసిన కాంగ్రెస్ శ్రేణులు ...
-బతుకమ్మ ఆట ఆడిన మహిళలు...
-శాస్త్రోక్తంగా పూజలు చేసిన శ్రీ .వి హనుమంతరావు .,...
-ఎనుముల రేవంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు...

**అంబర్ పేట్ ,ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైడ్రా ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేసి, రాబోయే బతుకమ్మ పండుగకు మహిళా సోదరీమణులు తమ బతుకమ్మలను బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ కుంటలో మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ డి.సి.సి అధ్యక్షుడు అంబర్పేట్ నియోజకవర్గం ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ, కబ్జా కి గురి అయిన బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణ జరగడం ఎంతో ఆనందదాయకం. ఇన్నేళ్ల పోరాటానికి ఈరోజు సరియైన ఫలితం దక్కిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు, హైడ్రా కమిషనర్ రంగనాథన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ రోహిన్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది కాలంగా కబ్జాకి గురి అయిన, ఈ బతుకమ్మ కుంట విషయాన్ని వి.హనుమంతరావు సీ.ఎం. రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకురావడం జరిగింది. దానితో సీఎం వెంటనే స్పందించి, పరిష్కారాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంగనాథన్, హనుమంతరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో లక్ష్మణ్ యాదవ్, లకపతి యాదగిరి ,జ్యోతి గౌడ్ , సత్తి బాబు, శ్రీకాంత్ గౌడ్, ఉషశ్రీ, రామ్ మోహన్, మోత రోహిత్, సత్తిబాబు, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్, రావుల సుధాకర్, కృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ, శ్రీనివాస్ రెడ్డి, జమీర్, శశి, కిషోర్, కోట్ల కిరణ్, రాజకిరణ్, నిజాం, సునీల్ గౌడ్, రాకేష, మహిళా నాయకులు సునీతరెడ్డి, లావణ్య, విజిత రెడ్డి, శాంతమ్మ, బతుకమ్మ కుంట నివాసులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ కు కాటూరి రమేష్ ఘన నివాళులు





**ఫిల్మ్ నగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతదేశం మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు, భారతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి రమేష్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, కాటూరి రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి డాన్ రాజు, బోదాస్ నాగార్జున గుంజ, ఆంజనేయులు, ఎండి వల్లి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**తలకొండపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలలో సీసీ రోడ్లు మరియు యూజీడి పనులను చేపట్టడానికి 75 లక్షల రూపాయల నిధులు కేటాయించబడ్డాయి.
తలకొండపల్లి మండల కేంద్రంలో 15 లక్షలు, అంతారం గ్రామంలో 15 లక్షలు, వెంకటాపూర్ గ్రామంలో 25 లక్షలు మరియు వెల్జాల్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మరియు యూజీడి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వెంట, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ ముదిరాజ్, శతాబ్ది టౌన్షిప్ ఎంపీ కాసు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం. అంజయ్య, గుప్తా




అజీం, చర్ల వెంకటరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ రమేష్, వెల్జాల్ మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాస్ మూర్తి, ఎం. అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ బి. నర్సింలు, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. అరీఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం. చెన్నకేశవులు, పి. అశోక్ బాబు, బి. యాదగిరి, నరసింహ, పాండు, మహేష్, టి. ప్రదీప్ రెడ్డి, ఈ. రాములు గౌడ్, అబ్బాస్, ఎల్. మల్లేష్, సిహెచ్. లక్ష్మణ్, పి. విష్ణు, ఎల్. అజామ్, దేవేందర్, ఎం. రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తర్మికల్ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని తర్మికల్ గ్రామంలో ఈ రోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు శివ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సురేష్ గౌడ్, పగుడాల తిరుపతయ్య, కొండ్ల లింగం, సంగ్యం అనిల్ గౌడ్, కట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఛత్రపతి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలో ఈ రోజు మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, "దేశంలోని ప్రతి స్త్రీని తమ సోదరులుగా భావించిన ఛత్రపతి శివాజీ మహారాజ్, అన్ని వర్గాల వారిని సమానంగా ఆదరించిన గొప్ప యోధుడు" అని అభివర్ణించారు.
ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

-యువత ఛత్రపతి శివాజీ నీ ఆదర్శంగా తీసుకోవాలి
-మహబూబ్ నగర్ ఎంపీ.డీకే అరుణ.



షాద్ నగర్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ రోజు ఎలికట్ట చౌరస్తాలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాధవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి శ్రీ డీకే అరుణ మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశి క్రిష్ణ,ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ మొఘల్ చక్రవర్తులు ఈ దేశంలో హిందూ దేవుళ్ళ గుళ్లను కూల్చుతూ,హిందూ మహిళలను అమ్మాయిలను బలాత్కారం చేస్తూ,మన హైందవ ధర్మం పైన దాడి చేస్తున్న వేళ తల్లి జిజియా బాయి ప్రేరణ తో పెరిగిన ఛత్రపతి శివాజీ మొఘల్ చక్రవర్తుల కు ఎదురు తిరిగి పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ హిందూ దేవాలయాల కు అండగా హిందూ మహిళలకు రక్షణగా నిలిచి చరిత్రలో గొప్ప జాతీయా వాదిగా హిందూ ధర్మ రక్షకుడిగా నిలిచాడు.. మహిళలంటే అపారమైన గౌరవం వుండే ఛత్రపతి శివాజీ గారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా డీకే అరుణకు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాధవ్ మరియు బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్ కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహూకరించారు.

## వ్యాపారాల్లో యువత రాణించాలి

-మట్టా వెంకటయ్య గౌడ్



**వెల్దండ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన సతీష్ కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన న్యూ ట్రెండ్ మచ్చ మైండ్స్ వేర్ రెడిమేంట్ బట్టల షాపును వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, యువకుడు స్వయం ఉపాధిని నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, అలాగే ఉపాధి రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుద్దటి కిష్టాలు, ఎక్స్ ఆర్మీ పురుషోత్తం, ఎక్స్ ఆర్మీ రంగరాతి శీను, రాచూరు వెంకటేష్, మట్ట భరత్ గౌడ్, ఎండి సమీర్, మల్లయ్య, రాచూరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో నెమలికి గాయాలు

- రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగింత

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇబ్రహీంపట్నంలో బుధవారం చోటు చేసుకున్న ఘటనలో, నెమలిని నాలుగైదు వీధి కుక్కలు వెంబడించి గాయపరుస్తుండగా, అటుగా వెళ్తున్న యువకులు రక్షించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై నెమలిని కుక్కలు గాయపరుస్తుండగా, అక్కడే వాకింగ్ చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, మరో ఇద్దరు యువకులు నెమలిని రక్షించి అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ టెక్నికల్ అసిస్టెంట్ బానూరి శ్రీనివాస్ రెడ్డి అక్కడికి చేరుకుని, నెమలిని సురక్షితంగా పశు వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయించారు. నెమలి కోలుకున్న అనంతరం దాన్ని దగ్గరలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, యువకులను అటవీశాఖ అధికారులు అభినందించారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

## కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే



**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

# పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

## -ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు




**లాహోర్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.

# ఆరుట్లలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**మంచాల, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగా రెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ మంచాల మండల్ ప్రెసిడెంట్ నూకం.రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఉత్సవాలకు బీజేపీ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రకాష్, బీజేపీ మాజీ వార్డు సభ్యుడు మంద. మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, సంఘ్ పరివార్ మరియు విశ్వ హిందూ పరిషత్ నాయకులు, లక్ష్మీ వస్త్రాలంకరణ షాప్ శ్రీనివాస్, క్రాంతి, హరీష్, అజయ్, మహేష్, ప్రదీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి, గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ పృధ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా, బోనాసి రామచంద్ర మాట్లాడుతూ, మహారాష్ట్ర కేంద్రంగా స్వాతంత్ర్య పూర్వములో భారతదేశంలో శత్రువులకు అంతుచిక్కని సామ్రాజ్యాన్ని నిర్మించిన గొప్ప చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.

# 3వ రోజు స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలు

## -కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ
## -డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ....సూపరింటెంట్



**షాద్ నగర్, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారము షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 3వ రోజు కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులతో ప్రత్యేకమైన పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల వారి కంటి చూపు లోపాలకు అనుగుణంగా, కంటి అద్దాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వము నుండి విద్యార్థులందరికీ ఉచితంగా కంటి అద్దాలను అందజేయబడుతుందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే టీములు వారు, ఆమనగల్ నుండి, మహేశ్వరం నుండి, శంషాబాద్ నుండి మరియు షాద్ నగర్ డివిజన్ నుండి, ఆర్ బి ఎస్ కే టీములవారు, వారి వెహికల్ ద్వారా విద్యార్థులను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి తదుపరి వారి యొక్క గ్రామాలకు ఆర్ బి ఎస్ కే వెహికల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేసారు. మొదటిరోజు 278 మందిమంది విద్యార్థులకు, రెండవ రోజు 350 మంది విద్యార్థులకు, ఈరోజు అనగా మూడవరోజు 370 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత ఆప్తాలిమిక్, డాక్టర్ సౌజన్య ఆప్తాలిమిక్, డాక్టర్ పద్మలత, పి ఎం ఓ ఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మి,, డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తిక్, డాక్టర్ సంధ్య మరియు ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

## -ధీటుగా తిప్పికొట్టిన భారత్



**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగ మేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

## -కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు
## -వీడియోను విడుదల చ ఏసిన ఎలన్ మస్క్



**వాషింగ్టన్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# ప్రయాణికులకు శుభవార్త

## -హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ




**హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.